మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# గ్రామాలను అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతాం..

## ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

**అమరచింత,మార్చి 24 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమరచింత మండలంలోని చంద్రనాయక్ తాండాలో ఆంజనేయస్వామి నూతన దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం కృష్ణంపల్లి గ్రామంలో రూ.20లక్షలతో గ్రామపంచాయితీ నూతన భవనానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి అక్కడ పనులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించిందని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ, జడ్పీటీసీ మార్క సరోజ వెంకటయ్య, వైసీపీ బాల్‌రెడ్డి, సర్పంచ్ కురుమన్న, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎస్.ఎ.రాజు, మాజీ జడ్పీటీసీ హెచ.బీ.సింగ్, కో ఆప్షన్ సభునయలు ఏపీరాజేందర్‌చ, శనవజ్, రఫీ, చిన్న బాలరాజు, కమలాకర్ గౌడ్, రాజు, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్‌మాసం ప్రారంభం..

**-మొదటి శుక్రవారం ఘనంగా ప్రార్థనలు -నెల రోజుల పాటు కొనసాగనున్న దీక్షలు**



**దేవరకద్ర,మార్చి 24 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్‌మాసం శుక్రవారం ప్రారంభమైంది. రంజాన్ మాసపు నెలవంక చంద్రుడు ఆకాశంలో కనిపించడంతో రంజాన్‌మాసపు ఉపవాసదీక్షలకు ముస్లింసోదరులు శ్రీకారం చుట్టారు. దీనికి గాను ముస్లింసోదరులు అన్ని ఏర్పాట్లు చేసుకొన్నారు. ఆకాశంలో నెలవంక చంద్రుడు కనిపించినప్పటినుండి ప్రారంభమయ్యే దీక్షలు మళ్ళీ ఆకాశంలో నెలవంక చంద్రుడు కనిపించే వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా ముస్లింసోదరులు ఉపవాసదీక్షల చేపడుతున్న నేపథ్యంలో ప్రార్థనస్థలాలైన మజీద్‌లకు వెల్లవేసి, రంగులు వేసి సిద్ధం చేశారు. రంగురంగుల విద్యుత్‌బల్బుల తో శోభాయమానంగా అలంకరించారు. మజీద్ ఆవరణలను శుభ్రం చేశారు. పవిత్ర రంజాన్‌మాసంలో ప్రతిరోజు ఒకరు చొప్పున ఉపవాసదీక్షలున్న ముస్లింసోదరులకు ఇఫ్తార్ విందులు ఇస్తారు. అయితే ప్రతి రోజు ఈ విందులు ఎవరు ఇవ్వాలన్న విషయంలో ఆయా గ్రామాలలో వి ందుల ఇచ్చే పేర్లతో తేదీలను ఖరారు. అలాగే ప్రతిరోజు రాత్రి మజీద్‌లలో చదివే తరావి నమాజ్‌ల కోసం కూడ అన్ని ఏర్పాట్లు చేశారు.

**మొదటి శుక్రవారం ఘనంగా ప్రార్థనలు..**

రంజాన్ మాసంలో మొదటి రోజు వచ్చిన మొదటి శుక్రవారం ఆయా గ్రామలలోని మజీద్‌లలో ముస్లింసోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ మాసంలో వచ్చే శుక్రవారానికి ముస్లింసోదరులు అధికప్రాధాన్యత ఇస్తారు. అలాగే ఆయా గ్రామాలలో ఇఫ్తార్ విందులు కూడ ప్రారంభమయ్యాయి. ఉపవాసదీక్షలున్న ముస్లిం సోదరులకు ప్రతి రోజు ఒకరు చొప్పున ఇఫ్తార్ విందు ఇస్తారు. ఈ విధంగా ఇవ్వడం వల్ల పుణ్యలభిస్తుందని ప్రగాడ విశ్వాసం.

## లబ్దిదారులు రేషన్ సరుకు ఎక్కడైనా తీసుకోవచ్చు..

**నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 24 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఉదయం నారాయణపేట మండలం సింగారం, లింగంపల్లి, ధన్వాడ మండల కేంద్రంలోని 4606001, 4602008,4602003 నంబర్లు గల చౌకధర దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా లబ్దిదారులు రేషన్ కార్డు ఉంటే ఎక్కడైనా రేషన్ సరుకులు తీసుకోవచ్చున్నారు. చౌకదర దుకాణాల పరిశీలన సందర్భంగా అక్కడ నిల్వ ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. ఎంత స్టాక్ మిగిలింది వాటి వివరాలను రిజిస్టర్‌లో పరిశీలించారు. లబ్దిదారులు ప్రతి ఒక్కరు సరుకులను తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో ఉన్న కార్డులు ఎన్ని వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు అందించిన బియ్యం వివరాలు ఇంకా షాపులలో నిల్వ ఉన్న వాటిని పరిశీలించారు. అనంతరం ధన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది అటెండెన్స్, రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రికి సమయానికి చేరుకోవాలని వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించినప్పుడే ఓపిలు పెరుగుతాయన్నారు. ఆసుపత్రి మొత్తాన్ని తిరిగి పరిశీలించారు. మొత్తం సిబ్బంది వివరాలు వారి పనితీరును వైద్యుని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సమయంలో సివిల్ సప్లయ్ అధికారి శివప్రాద్, డిటి కతలప్పలు ఉన్నారు.



రేషన్ షాపులను తనిఖీ చేస్తున్న కలెక్టర్



రేషన్ షాపులను తనిఖీ చేస్తున్న కలెక్టర్

## జిల్లా ఎన్నికలకు సంబంధించిన వీవీ ప్యాడ్ల స్కానింగ్ భద్రతను పకడ్బందీ చేయాలి..

**వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,మార్చి 24 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా ఎన్నికలకు సంబంధించిన వీవీ ప్యాడ్ల స్కానింగ్ భద్రతను పకడ్బందీ చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాన్ని తనిఖీ చేశారు. వీవీ ప్యాడ్స్‌లు భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు వచ్చిన వీవీ ప్యాడ్స్ ను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో చెక్ చేసి ఈవీఎం గోదాంలో భద్రపరచాలని అన్నారు. ప్రదాన ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ, హైదరాబాద్ వారి ఆదేశానుసారం వీవీ ప్యాడ్స్ హైదరాబాద్ ఈసీఎల్ నుండి జిల్లాకు రావడం జరిగిందని అన్నారు. అన్ని వీవీ ప్యాడ్స్ సంఖ్యను సరిచూసుకోవాలని, గోదాములో భద్రపరిచాలని అధికారులకు ఆదేశించారు. సంఖ్యను హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చూయించి భద్రపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్, రమేష్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంపై అందరికి అవగాహన కల్పించి విజయవంతం చేయాలి..

**వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



రికార్డులను తనిఖీ చేస్తున్నా జిల్లా కలెక్టర్

**పెద్దమందడి,మార్చి 24 ప్రభాతవార్త:** కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరికి అవగాహన కల్పించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిధిలోని జగత్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంతమందికి కంటి అద్దాలు అందజేశారో తెలుసుకున్నారు. ఇంకా ఎన్నిరోజుల పాటు పరీక్షలు నిర్వహించాలని అడిగారు. అనంతరం రికార్డులు పరిశిలించారు. గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం ప్రతి రోజు పాలు అందజేయాలన్నారు. డెలివరీల గురించి అడిగి తెలుసుకున్నారు.

**పరీక్షలను సజావుగా నిర్వహించాలి..** ఈనెల 15నుండి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహిస్తున్నప్పటికి తక్కిన పరీక్షలు సైతం అలాగే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఇంటర్ పరీక్షలలో భాగంగా శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు పరీక్షకు హాజరైన, గైర్హాజరైన విద్యార్థులు తదితర వివరాలను పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరిండెంట్ ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు ఈనెల 15నుండి ఏప్రిల్ 4వరకు జరుగుతుండగా తక్కిన అన్ని రోజులు పరీక్షలను కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని ఆయన తెలిపారు.

## టీబీ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

**వనపర్తి ప్రతినిధి,మార్చి 24 ప్రభాతవార్త:** టీబీ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ప్రపంచ టీబీ డే సందర్భంగా వైద్యశాఖ ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల ర్యాలీ సమావేశంలో మాట్లాడుతూ టీబీ వ్యాధి ప్రాణంతకమైన వ్యాధి కాదని నివారించగలిగే వ్యాధిగా నిర్ధారించి కేవలం చికిత్సతోనే నివారించవచ్చు అన్నారు. దగ్గు ఉన్న వ్యక్తిని గుర్తించి రకనత గుళ్ల పరీక్షలు నిర్వహించాలని టీబీ వ్యాధి ఉన్నట్లు అయితే ఆరు నెలల పాటు ప్రభుత్వం ఉచితం గా మందులు అందజేస్తూందని తెలిపారు. అంతేగాక నెలకు రూ.500చొప్పున ఆరు నెలల పాటు రోగికి అందజేస్తామని తెలిపారు. ఏఎన్ఎమ్ లు, ఆశలు గ్రామాల్లో పర్యటించి టీబీ వ్యాధిగ్రస్తులను గురినతంచి వారికి చికిత్స అందే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, డీఎంహెచ్‌ఓ డా.సాయినాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, అధికారులు, ఏఎన్ఎమ్‌లు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

# ఐటి టవర్‌లో.. ఐదు పరిశ్రమలు..!

**సీఎం కెసిఆర్ కూడా ఒక వార్డుకు ఇంఛార్జి**

**పెద్ద లీడర్లమనే భావన పక్కనపెట్టి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాల్సిందే**

**ఈ ప్రాంతం రూపు రేఖలనే మార్చేసే అమరాన్ లిథియం గిగా సెల్ పరిశ్రమ**

**వచ్చేనెలలో దివిటిపల్లి ఐటి టవర్‌లో 5 ఐటి పరిశ్రమలు వస్తున్నాయి**

**బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్**



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



హాజరైన కార్యకర్తలు, నాయకులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 24 ప్రభాతవార్త :** సీఎం కెసిఆర్ కూడా ఒక వార్డుకు ఇంఛార్జిగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సాధారణ కార్యకర్తల్లా మేము కూడా ఇంటింటికి తిరిగి పార్టీ కోసం పనిచేయాలా మేం పెద్ద లీడర్లమనే భావన పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జెజెఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. పెద్ద నాయకుడి నుండి కార్యకర్త వరకు ప్రతిఒక్కరూ వారి పరిధిలో ఉండే ప్రజల కోసం కష్టపడి పనిచేస్తే జనం నీరాజనాలు పలుకుతారని మంత్రి తెలిపారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ నేతలంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు. కష్టపడి పనిచేసే వారిని పార్టీ తప్పనిసరిగా గుర్తిసుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తుపాకీ గుండ్లకు కూడా ఎదురెల్లి పోరాటం చేస్తేనే ఈ రోజు ఈ స్థాయి గుర్తింపు వచ్చిందన్నారు. మహబూబ్‌నగర్ అంటేనే అభివృద్ధికి నిర్వచనంగా మార్చేశాం అన్నారు. మహబూబ్‌నగర్ అంటేనే అభివృద్ధికి నిర్వచనంగా మార్చేశామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మౌలిక వసతుల కల్పన, ఉపాధి, సంక్షేమం, విద్య, వైద్యం సహా అన్ని రంగాల్లోనూ నియోజకవర్గ అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చి కెసిఆర్ అర్బన్ ఎకో పార్కు, శిల్పారామం, ట్యాంక్‌బండ్, మన్యంకొండ ఆధ్యాత్మిక, పర్యాటక వద్ద అభివృద్ధి, బైపాస్ రోడ్లు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతం రూపు రేఖలనే మార్చేసే అమరాన్ లిథియం గిగా సెల్ పరిశ్రమను మంత్రి కెటిఆర్ సహకారంతో తీసుకువస్తే అభివృద్ధిని ఓర్వలేని కొందరు దుర్మార్గులు కాలుష్యం పేరిట అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. వచ్చేనెలలో దివిటిపల్లి ఐటి టవర్‌లో 5 ఐటి పరిశ్రమలు వస్తున్నాయని, భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. సామూహిక వివాహాలకు దరఖాస్తు చేసుకోండి. మే 7వ తేదీన మన్యంకొండ దేవాలయం వద్ద శాంతా నారాయణగౌడ్ చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత సామూహిక వివాహాలకు అర్హులైన వారు స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా కానీ లేదా తమ క్యాంపు కార్యాలయంలో కానీ దరఖాస్తు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఆత్మీయ సమ్మేళనంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రమ్‌దేవ్ ముదిరాజ్, మంత్రిసమక్షంలో అధికార పార్టీలో చేరారు. ఆయనను గులాబీ కండువాతో పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుదాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ పరిశీలకుడు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, మార్కెట్ కమిటి చైర్మన్ రహమాన్, డిసిసిబి వైస్‌చైర్మన్ కొరమోని వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివరాజు, వినోద్, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మి, కౌన్సిలర్లు, పార్టీ వార్డు ఇంఛార్జిలు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,మార్చి 24 ప్రభాతవార్త :** గట్టు మండల పరిధిలోని అంతంపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. అంతంపల్లి గ్రామంలో శివాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో మల్టీ పర్పస్ కమ్యూనిటి హాల్ (ఫంక్షన్ హాల్) 15లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యేను గ్రామ సర్పంచ్ శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే సీఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, గ్రామాలపై కెసిఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్, ట్యాంకర్ అదేవిధంగా గ్రామ ప్రజలందరు ఆదర్శంగా ఉండాలని అన్నారు. అలాగే డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతివనం, వైకుంఠధామాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీ భవనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా గద్వాల నియోజకవర్గంలోనిప్రతి గ్రామంలో పేద ప్రజలు వివాహ శుభకార్యాలు జరుపుకోవాలని మల్టీపర్పస్ కమిటి హాల్ ఏర్పాటుచేయడం జరుగుతుందని ఫంక్షన్ హాల్‌లో త్వరలోఅన్ని గ్రామాలలో అన్ని సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులోకి రావడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని ఇప్పుడు వేషగాళ్లు రకరకాల వేషాలు వేసుకుని ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో అలజడి సృష్టించడానికి ఇబ్బందులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. వాటిని తిప్పికొట్టే విధంగా కెసిఆర్ నాయకత్వంలోనే మేమంతా సంతోషంగా ఉన్నామని మా నాయకుడని వారికి సమాధానం చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి విజయ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడు, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, సర్పంచ్‌లు షెఢిక్, చిన్నగోవిందు, చెన్నరాయుడు, సూర్యగౌడ్, బుడ్డన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

## క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

**వనపర్తి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**




మాట్లడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



కార్యక్రమానికి హాజరైన ఎఎన్ఎంలు, ఆశాలు

**గద్వాల ప్రతినిధి,మార్చి 24 ప్రభాతవార్త :** క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వ్యాధిని గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శుక్రవారం క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణంలోని కృష్ణవేణిచౌక్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రిన్స్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కటెక్టర్ మాట్లాడుతూ క్షయవ్యాధి అనేది ప్రాణాంతకమైన వ్యాధి కాదని, నివారణతో వ్యాధిని అదుపు చేయవచ్చని, నిర్మూలన దిశగా వైద్య సేవలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు వీలుగా ఇంటింటి సర్వే నిర్వహించాలన్నారు. వారం రోజులు జ్వరం, దగ్గు ఉన్నవారిని వెంటనే గుర్తించి ఆసుపత్రిలో రక్త, గళ్ల పరీక్షలు నిర్వహించి వారికి ఆరు నెలలలోపు వ్యాధిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. టిబి వ్యాధిగ్రస్తులకు ప్రతినెలరూ. 500లు పోషణ భత్యం ఇస్తారని దీనివల్ల టిబి వ్యాధిగ్రస్తులు చికిత్స కాలంలో మంచి పోషకాహారం తీసుకోవడం కొరకు ఇస్తారని, దీనివల్ల టిబి వ్యాధిగ్రస్తులు చికిత్స కాలంలో మంచి పోషకాహారం తీసుకోవడం కొరకు ఈ పోషణభత్యం ఉపయోగపడుతుందని తెలిపారు. టిబి నిర్ధారణ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. 2025 సంవత్సరం నాటికి టిబి వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎఎన్ఎంలు, ఆశాలకు టిబి వ్యాధి నిర్ధారణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో డిఎంహెచ్‌ఓ డా. శశికళ, డా. సిద్దప్ప, స్రవంతి, మల్లికార్జున్, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఆశాలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించాలి..

**నేడు విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలి:డీఈఓ**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 24 ప్రభాతవార్త:** పోషకాహర విలువలతో కూడిన చిరు ధాన్యాల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఆహారాన్ని తీసుకునేలా ప్రొత్సాహించాలని, జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు డీఈఓ గోవిందరాజులు సూచించారు. విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలను పారద్రోలేందుక చిరు ధాన్యాలు దోహద పడుతాయని, చిరు ధాన్యాల ప్రాముఖ్యత సమతుల్య ఆరోగ్యంగా ఉండటానికి చిరు ధాన్యాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, పోషక అభియాన్ పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వాటి ప్రాముఖ్యతపై శనివారం అన్ని పాఠశాలల్లో చిరు ధాన్యాలపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలన్నారు. నిర్వహించిన పోటీల వివరాల ఫోటోలను జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డికి పంపించాలని సూచించారు.

## బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 24 ప్రభాతవార్త:** తిమ్మాజిపేట్ మండలంలోని గుమ్మకొండ గ్రామ దగ్గరలో మరికల్ నుంచి మహాదేవునిపేట్ గ్రామం వరకు కొత్తగా చేపడుతున్న బీ టీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోనే రోడ్లకు మహార్ధశ చేకూరుతుందని, రోడ్ల అభివృద్ధితో ప్రయాణీకుల ఇబ్బందులు దూరమవుతున్నాయ న్నారు. బీటీ రోడ్డు పనులు పూర్తి నాణ్యతతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

## పని చేసే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలి..

**ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**

**కొత్తకోట,మార్చి 24 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు పనిచేసే తపన ప్రతి ఒక్కరిలో ఉంటే స్వరాజ్యాన్ని సాధించవచ్చని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నేషనల్ పంచాయితీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. 2021-22 సంవత్సరాలకు గాను 11 గ్రామ పంచాయితీలకు గాను మండల స్థాయిలో అవార్డులకు ఎంపికయ్యాయి. ఇంకా పనితీరు మెరుగుపరుచుకొని రాష్ట్రస్థాయిలో అవార్డులను సాధించుకోవాలన్నారు. ముందుచూపు ఉన్న ముఖ్యమంత్రి భవిష్యత్తు తరాలకు ఆలోచించి మిషన్ భగీరథను ఏర్పాటు చేశారన్నారు. చిత్తశుద్ధితో పనిచేస్తే గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2014లో దేశస్థాయిలో నిజాలపురుకు ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డు చక్రాపూర్ గ్రామ పంచాయితీకి కేటీఆర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుందని ఆయన కృసి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 19 మున్సిపాలిటీలకు స్వచ్ఛ పర్వేక్షణ్ అవార్డు వచ్చిందని అందులో నియోజకవర్గంలో 2 మున్సిపాలిటీకి ఈ అవార్డు రావడం గొప్ప విశేషం అని అన్నారు. దేశంలో 20 అవార్డులకు గాను తెలంగాణ కే 19 రావడం చరిత్ర లెక్కించదగ్గర అని అన్నారు. పైరవిలు చేస్తే ఈ అవార్డులు రావని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉన్న మనకి అవార్డు రావడం మన చేస్తున్న పనిని గుర్తించి ఈ అవార్డులను ఎంపిక చేసిందని అన్నారు. విజన్ ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని భవిష్యత్తులో 20 సంవత్సరాలకు ఆలోచించే మిషన్ బీగథ రూప కల్పన చేశారని అన్నారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులను, సర్పంచులను శాలువాతో సన్మానించారు. మిరాసిపల్లి గ్రామానికి చెందిన కమిటీ హాల్ నిర్మాణం కొరకు వినతిపత్రం అందజేశారు. ఉపాధి హామి ఉద్యోగులను పేస్కేల్ ను అమలు చేయాలని కోరుతూ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బాలయ్య, రాములు, సత్యనారాయణ, జ్యోతి, ఆంజనేయులు, అరుణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మెన్ చెన్నకేశవ రెడ్డి, వాసుదేవరెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, బీమ్ రెడ్డి, కొండారెడ్డి, మిషేక్, ఆకుల శ్రీనివాసులు, వెంకటేశ్వర రెడ్డి, రాధమ్మ, బుచ్చన్న, కృష్ణయ్య, గాధం రాణి, చంద్రకళ, లావణ్య, శారద, అల్లా బాఫ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ సాంస్కృతి కళలను కాపాడుకుందాం...

**వెల్దండ, మార్చి 24 ప్రభాతవార్త:** కనుమరుగవుతున్న గ్రామీణ సాంస్కృతి కళలను కాపాడుకుందామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్ అన్నారు. వెల్దండ మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో ఎల్లమ్మ బైలునాటకం రెండవ రోజు ఆట సందర్భంగా కళాకారులకు రూ.11వేలను అందించారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహం, ఆదరణ లేక గ్రామీణ ప్రాంతాల్లో పురాతన సాంస్కృతి అడుగుంటి పోతుందని, ప్రభుత్వం ఇప్పటికైన చొరవ తీసుకొని గ్రామీణ కళలను ఆదరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బక్యనాయక్, గోపాల్‌నాయక్, వెంకటయ్య, బాల్‌జంగయ్య, పోషయ్య తదితరులు ఉన్నారు.



## ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడికి సత్కారం..

**మక్తల్, మార్చి 24 ప్రభాతవార్త :** ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన సరాఫ్ నాగరాజుకు మక్తల్‌లో ముదిరాజ్ కులస్తులు ఘనంగా సన్మానించారు. శాలువా, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సరాఫ్ నాగరాజు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులందరు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం ముదిరాజ్ మహాసభ పని చేస్తుందని భరోసా ఇచ్చారు. త్వరలోనే జిల్లా స్థాయిలో కమిటీలను వేసుకుందామని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు కావలి శ్రీహరి, తిరుపతి, నరసింహులు, మామిళ్ల పృథ్వీరాజ్, వి.శివశంకర్, నవీన్‌కుమార్, బుగ్గప్ప, కర్ని గోపి, ఇతర ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి..

**వెల్దండ, మార్చి 24 ప్రభాతవార్త:** గ్రామాల్లో పంచాయతీ పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వర్తిస్తున్న సకాలంలో జీతాలు చెల్లించాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి అన్నారు. బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా పిలుపుమేరకు శుక్రవారం పారిశుధ్య కార్మికులతో కలిసి కుర్మిద్ద యాదగిరి ఎంపీడీఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కుర్మిద్ద యాదగిరి మాట్లాడుతూ సరైన సమయంలో జీతాలు రాక చాలీ చాలని జీతాలతో జీవితాలను నెట్టుకొస్తున్నారని, పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. లేనిచో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతా మన్నారు. కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి, మల్లేష్, శ్రీశైలం, విష్ణు, శివ, కొండలు, లక్ష్మినారా యణ, కృష్ణయ్య, వెంకటయ్య, యాదయ్య, ఉమేష్, రాజేష్, నరేష్, మురళీ, భీమమ్మతో పాటు తదితరులు ఉన్నారు.




### అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన

## ఎంపిటిసి లక్ష్మిభాయ్ కుమారుడు నవనీత్‌రావు

**నవాబ్‌పేట, మార్చి 24 ప్రభాతవార్త :** మండలంలోని ఇప్పటూర్ గ్రామానికి చెందిన కమ్మరి పద్మ మ్మ (65) అనారోగ్యంతో మృతి చెందింది వారి మృతికి సంతాపం తెలుపుతూ ఇప్పటూర్ ఎంపి టిసి లక్ష్మిభాయ్ కుమారు నవనీత్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుం బానికి రూ. 5116 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి వెంకటయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ చెన్నయ్య, ఆర్‌ఎంపి డా. నాయబ్‌బాబా, కమ్మరి వీర, కమ్మరి శేఖర్, కమ్మరి రామచారి, కమ్మరి ప్రభాకర్‌చారి, జడ్చర్ల బిఆర్‌ఎస్ పార్టీ యూత్‌వింగ్ అధ్యక్షులు వీరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో నిరసన..

**ఉట్కూర్, మార్చి 24 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం దగ్గర బిజెపి నాయకులు ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు, అర్హులైన వారందరికి డబుల్ బెడ్‌రూంలు, దళిత బందు పిఎఫ్ ఈఎస్ఐ అందరికి కల్పించాలని మండల సూపరింటెండెంట్ కొండన్నకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, దళితమోర్చా రాష్ట్ర నాయకుడు ఎం. విజయ్‌కుమార్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్‌కుమార్, మండల అధ్యక్షుడు రమేష్, కొండన్ గోపాల్, ఎంపిటిసి హన్మంతు, ఆశప్ప, వెంకట్రాములు, గోపాల్, చంద్రశేఖర్, రణవీర్, శాంతగౌడ్, మల్లేష్, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం..

**ఉట్కూర్, మార్చి 24 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రపంచ క్షయవ్యాధి దినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, వైద్యాధికారి డా. హబీబ్, పర్యవేక్షకులు నరసింహులు, మణిమాల ఆరోగ్య కార్యకర్తలు సుజాత, కవిత ఆశా కార్యకర్తలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఫిజికల్ డైరెక్టర్ నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సంవత్సరము ప్రపంచ ఆరోగ్య సంస్థ నినాదము టిబిని నిర్మూలించాలన్నారు.




## గొంగళ్ల రంజిత్‌కుమార్‌కు
## తన గోడును వెళ్లబోసుకున్న వృద్ధురాలు

**గద్వాల ప్రతినిధి, మార్చి 24 ప్రభాతవార్త :** గద్వాల మండలం నది అగ్రహారం గ్రామంలో గొంగళ్ల రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో 8వ రోజు జరుగుతున్న నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ పలు సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అగ్రహారం గ్రామానికి చెందిన గట్టమ్మ అనే ఓ వృద్ధురాలికి డబుల్ బెడ్‌రూం ఇల్లు లేక కొన్ని సంవత్సరాల క్రితం నుండి పూరిగుడిసెలో ఆ వృద్ధురాలు నివసిస్తుందని ఇలాంటి పేదవాళ్లను ప్రభుత్వం వెంటనే గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రాంతంలో కొన్నేళ్ల నుండి పాలకులు పేదలకు ఏం అభివృద్ధి చేశారో, ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలను ఎవరెవరికి ఇచ్చారో అర్థం కాని పరిస్థితి ఉందని ఆ వృద్ధురాలు చెప్పే మాటల్లో ప్రభుత్వం విఫలం అయిందని తెలుస్తుందన్నారు.



# దివ్యాంగులకు 5శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి..

### వికలాంగుల రాజ్యాధికార ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నగేష్‌గౌడ్



మాట్లాడుతున్న వికలాంగుల రాజ్యాధికార ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నగేష్‌గౌడ్

**మక్తల్, మార్చి 24 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వికలాంగుల రాజ్యాధికార ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నగేష్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో ఐదుశాతం ఉన్న దివ్యాంగులు రాజ్యాధికారం లేక అన్ని విధాలుగా నష్టపోతున్నారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు గడిచినా వికలాంగుల గురించి ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ప్రభుత్వాలు మారినా దివ్యాంగుల తలరాతలు మారడం లేదని అన్నారు. 2018లో తీసుకొచ్చిన నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి పంచాయతీలో దివ్యాంగులకు కో ఆప్షన్ మెంబర్లుగా అవకాశం కల్పించాలని చేసిన చట్టం కూడా అమలు కావడం లేదన్నారు. పంచాయతీ మొదలుకొని మండల, జిల్లా పరిషత్ మున్సిపాలిటీలు కార్పోరేషన్‌లోను ఏళ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమై ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేక దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. 2016లో వచ్చిన వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం కూడా దివ్యాంగులకు ఐదుశాతం రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాలి కానీ ఆ విధంగా కూడా అమలుకావడం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా తక్షణమే చట్టాలు సవరించి ఐదుశాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దివ్యాంగులను విస్మరిస్తే రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. సమావేశంలో తిరుపతయ్య, లక్ష్మి హుసేన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర
## అయ్యప్ప స్వామి దేవాలయం మొదటి ప్రాకార ప్రారంభోత్సవం..

**వనపర్తి టౌన్, మార్చి 24 ప్రభాతవార్త:** ఈనెల 27న శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం మొదటి ప్రాకారం ప్రారంభమవుతుందని బార్ కౌన్సిల్ మాజీ చైర్మెన్ మున్నూరు రవీందర్ అన్నారు. శుక్రవారం సాయి బ్యాంకెట్‌లో విలేకరుల సమావేశంలో మున్నూరు రవీందర్ మాట్లాడుతూ ఈనెల 27న విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భగీరథ చౌరస్తాలో శ్రీశ్రీ అయ్యప్ప స్వామి మొదటి ప్రాకారం తమ తల్లిదండ్రులు కీ.శే. మున్నూరు లక్ష్మీదేవి, టైపు కృష్ణయ్య ల జ్ఞాపకార్థంగా అయ్యప్ప స్వామి దేవాలయానికి సరమర్పణ చేయనున్నట్లు తెలిపారు. 27వ తేదీ ఉదయం 7గంటలకు పూర్ణకుంభంతో అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ప్రాకారం వరకు బయలుదేరి, 9గంటలకు ప్రాకారం దగ్గర యజ్ఞం, తదుపరి జ్యోతి ప్రజ్వలన చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను మర్గాదర్శనం చేయడానికి శ్రీ స్వామి స్థితప్రజ్ఞనంద సరస్వతి, బ్రహ్మ విద్య కుటీర్ ఉత్తర కాశీ, శ్రీ గుమ్మల్ల సత్యం జి, విశ్వహిందూ పరిషత్ అచల భారత సహకార దర్శి మార్గదర్శనం చేస్తారు. ఈ ప్రారంభోత్సవంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. కావున అయ్యప్ప, శివ, హనుమాన్, భవాని మాలధారణ చేసే భక్తులు, వివిధ ధార్మిక సంస్థలు, వికాసం తరంగిణి, దేవాలయ, మహిళా సంఘాలు, యోగ సభ్యులు అన్ని వర్గాల గ్రామ ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బి.కృష్ణ, సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, బి.శ్రీశైలం, జింకల కృష్ణయ్య, అయ్యప్ప కమిటీ అధ్యక్షులు నగేష్, ప్రధాన కార్యదర్శి ముత్తు కృష్ణ గురుస్వామి, సిద్దాంతి రమేష్ శర్మ, పాపిరెడ్డి, గట్టు వెంకన్న, బీజేపీ జిల్లా నాయకులు బండారు కుమారస్వామి, ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, చిత్తారి ప్రభాకర్, బి.పరుశురాం, పెద్దిరాజు, బచ్చు రాము, ఆగుపోగు కుమార్, సూగూరు రాములు, రాయన్న, పీఎం రాము, కంది రమణ, సునందన్ గౌడ్, ద్వారపోగు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రకార ప్రారంభోత్సవ కరపత్రాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

## ప్రతి ఒక్కరూ కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న దృశ్యం

**కల్వకుర్తి, మార్చి 24 ప్రభాతవార్త:** అంధత్వ రహిత సమాజ నిర్మాణం చేపట్టాలనే రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని కల్వకుర్తి ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బాలస్వామిగౌడ్‌తో కలిసి ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. అదే విధంగా ఉపాధి కూలీలు చేపడుతున్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులను పరిశీలించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల నీళ్ళ, ఓఆర్‌ఎస్ ప్యాకెట్స్‌ను పంపిణీ చేశారు. సబ్సిడీ క్రింద రైతులకు మినుముల ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు విజయ్‌గౌడ్, ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీఓ, ఏపీఓ, కార్యదర్శి, వైద్య బృందం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమం వారి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా...

### -మంచినీటి శుద్ధి కేంద్రం ప్రారంభం -ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్‌ఆర్‌ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, మార్చి 24 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం, వారి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్‌ఆర్‌ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామ పంచాయతీలోని ఎల్లికల్ తాండలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్‌ఆర్‌ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. ఇచ్చిన హామీలో భాగంగా శుక్రవారం మంచినీటి శుద్ధి కేంద్రాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లోరైడ్ సమస్యను అదిగమించేందుకు మంచినీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు శుద్ధ జలాలను తాగి ఆరోగ్యంగా ఉండాలన్నారు. గ్రామాలాభివృద్ధే తన ధ్యేయమని, గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తండా వాసులు భూపాల్‌నాయక్, కిషన్‌నాయక్, రాజు, శ్రీనునాయక్, పాండు, లాల్‌సింగ్, పంత్‌నాయక్, పాలాది శివకృష్ణ, గుండయ్య, శంకర్, వాల్యానాయక్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.




మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి...

**కల్వకుర్తి, మార్చి 24 ప్రభాతవార్త:** రంజాన్ నెల ప్రారంభం కావడంతో శుక్రవారం మొదటి రోజు ఉపవాస దీక్షలు చేపట్టి ఫజర్ నమాజ్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న తరుణంలో ఓ విద్యార్థి తిరిగి రాని అనంతలోకాలకు చేరుకున్నాడు. కల్వకుర్తి పట్టణానికి చెందిన ముక్రం స్థానిక బస్టాండ్ ఎదురుగా టిఫిన్ సెంటర్ నిర్వహిస్తూ కాలం వెల్లదీస్తున్నాడు. ముక్రం కుమారుడు అఫ్రోజ్ ఖాన్ ఉపవాస దీక్షలు చేపట్టి ఫజర్ నమాజ్ ముగించుకొని తన ద్విచక్రవాహనంపై స్నేహితులతో కలిసి పంజుగుల రోడ్డులో ప్రయాణిస్తుండగా అదుపు తప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అఫ్రోజ్ ఖాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రంజాన్ నెల ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు అందరు సంబురాల్లో ఉండగా... ఒక్కసారిగా అఫ్రోజ్ ఖాన్ మృతితో విషాధచాయలు అలుముకున్నాయి. అఫ్రోజ్ ఖాన్ 10వ తరగతి చదువుతున్నాడు. ముక్రం దంపతులకు ఒకే కుమారుడు కావడంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహన్ని కుటుంబ సభ్యులకు అందించారు. మదీన మస్జీద్‌లో జోహార్ నమాజ్‌లో అఫ్రోజ్ ఖాన్ జనాజా నమాజ్‌ను మత గురువులు చేయించి దహన సాంస్కరాలు నిర్వహించారు.



మృతి చెందిన అఫ్రోజ్ ఖాన్

## టీబీ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

### వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**వనపర్తి టౌన్, మార్చి 24 ప్రభాతవార్త:** టీబీ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ప్రపంచ టీబీ డే సందర్భంగా ఐడీఓసీ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టీబీ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధి కాదని, నివారించగలిగే వ్యాధిగా నిర్వారించి కేవలం చికిత్సతోనే నివరించవచ్చు అని అన్నారు. దగ్గు ఉన్న వ్యక్తిని గుర్తించి రక్త గుళ్ల పరీక్షలు నిర్వహించాలని టీబీ వ్యాది ఉన్నట్లు నిర్ధారణ అయితే ఆరు మాసాల పాటు ప్రభుత్వం ఉచితంగా మందులు అందజేస్తుందని తెలిపారు. అంతేకాక నెలకు రూ.500 చొప్పు ఆరు మాసాల పాటు రోగికి అందజేస్తారని తెలిపారు. ఏఎన్‌ఎమ్ లు, ఆశ లు గ్రామాల్లో పర్యటించి టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి చికిత్స అందే విధంగా చూడాలని అన్నారు. అక్షయ పోషణ అభియాన్ క్రింద 835 మంది పేషెంట్లకు పోషకాహారం ఇవ్వడం జరిగిందని అన్నారు. జిల్లాలో 1192 మంది టీబీ పేషెంట్లు టార్గెట్ కాగా వారిలో 1172మందిని గుర్తించి వారికి మందులు ఇచ్చి సాధించామని తెలిపారు. 760 మంది రోగులకు రూ.500జమ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 20మంది వాలంటీర్లకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా.సౌభాగ్య లక్ష్మీ, రామచంద్రయ్య, మధు, డీఎంహెచ్ఓ రవిశంకర్, ఏఓ సాయినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్

## ప్రారంభమైన శ్రీరామ నవరాత్రులు



**నవాబ్‌పేట, మార్చి 24 ప్రభాతవార్త :** ఇప్పటూర్ గ్రామ శివాలయంలో శ్రీరామ నవరాత్రుల సందర్భంగా ఉగాది పండగ మరునటి రోజు నుంచి శ్రీ రామాయణ పురాణ ప్రవచనం ప్రారంభం అయింది. ఏడు రోజులపాటు కొనసాగి చైత్రశుద్ధ అష్టమిరోజు పరిసమాప్తం అవుతుంది. మరుసటి రోజు సీతారామ కళ్యాణోత్సవం 30వ తేదీ గురువారం జరుగుతుంది. ప్రవచనం కార్యక్రమం బ్రహ్మశ్రీ కందాల శ్రీనివాసచార్యులచే ప్రతిరోజు రాత్రి 8 గం.ల నుండి 9 గం.ల వరకు కొనసాగుతుంది. కావున భక్తులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కొరుకొండ సైనిక్ స్కూల్‌కు విద్యార్థి ఎంపిక..

**వెల్దండ, మార్చి 24 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కూన రోహాణ్ ఆలిండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కొరుకొండ సైనిక్ స్కూల్ పాఠశాలలో ప్రవేశం పొందాడు. ఈ సందర్భంగా కూన రోహాణ్‌ను తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

## మైనార్టీ దంపతులకు పీహెచ్‌డీలోప్రవేశం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 24 ప్రభాతవార్త:** జిల్లాకు చెందిన ఖాద్రీ పాష, ఫౌజియా బేగం దంపతులకు ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఏక కాలంలో పీహెచ్‌డీ చేయడానికి ప్రవేశం పొందారు. ప్రవేశ పరీక్షల్లో ఖాద్రీ పాషాకు లింగిస్టిక్స్‌లో 2వ ర్యాంక్, ఫౌజియా గణిత విభాగంలో 3 ర్యాంక్ సాధించి పరిశోధనకు అర్హతను పొందారు. ఈ మేరకు యూనివర్సిటీ వారు ఉత్తర్వులు పంపినట్లు వారు తెలిపారు. వీరు ఇరువురు సాధించిన ర్యాంక్ పట్ల పలువురు విద్యావేత్తలు అభినందించారు.





## జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానం..

**వెల్దండ, మార్చి 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన 27 గ్రామ పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ చంద్రశేఖర్‌ల చేతుల మీదుగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్యం, గుడ్ గవర్ననెన్స్, మహిళా ప్రోత్సాహకాలతో పాటు పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు.

## విద్యుద్ఘాతంతో ఎద్దుమృతి



**మల్దకల్, మార్చి 24 ప్రభాతవార్త :** మల్దకల్ మండలం కుర్తిరావుల చెరువు గ్రామ శివారులో బింగిదొడ్డి గ్రామానికి చెందిన రైతు మచ్చ గోవిందుకు సంబంధించిన రూ. 60 వేలు చేసే ఎద్దు విద్యుద్ఘాతానికి గురై మరణించింది. శుక్రవారం ఉదయం తన వ్యవసాయ పొలంలో రైతు గోవిందు దున్నుతుండగా విద్యుత్ స్థంభం సపోర్టు వైరు ఇనుప నాగలిపై ఉన్నరైతుకు తగలగా అతడు తప్పించుకోవడంతో వైరు ఎద్దుపై పడడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందిందని రైతు తెలిపాడు. సమాచారం తెలుసుకున్న వెటర్నరీ అధికారి, మల్దకల్ ఎఎస్సై సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిర్వహించి నివేదిక అధికారులకు పంపుతామని తెలిపారు. ఈ సందర్భంగా బింగిదొడ్డి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దొడ్డప్ప, బాధిత రైతుకు రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## ఆలయ నిర్మాణ పనులను
## పరిశీలించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్



**కల్వకుర్తి, మార్చి 24 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని హరిహర టౌన్‌షిప్‌లోని శ్రీ హనుమాన్ దేవాలయ నిర్మాణంలో ఉండటంతో కాలనీ వాసుల కోరిక మేరకు ఆలయ నిర్మాణ పనులను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్‌ఆర్‌ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పరిశీలించారు. ఆలయానికి విచ్చేసిన చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని కాలనీ వాసులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు కె.వెంకటేశ్వర్లు, కరుణాకర్‌రెడ్డి, వేణుగోపాల్, యాదయ్య, జైపాల్‌రెడ్డి, నార్యనాయక్, ఆనంద్, కె.కె.సిన్హా, రమణారెడ్డి, రవీంద్రబాబు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వృద్ధురాలు మృతి


మృతురాలు సరోజమ్మ

**వీపనగండ్ల, మార్చి 24 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో కోమటి సరోజమ్మ(78) అనే వృద్ధురాలు ఒంటికి నిప్పంటించుకొని ఆత్మ హత్యా యత్నానికి పాల్పడింది. ఆమె భర్త కొన్నేళ్ల క్రింత చనిపోవడం జరిగింది. ఆమెకు నలుగురు కుమారులు, నవ మాసాలు మోసి కనిపెంచిన తల్లిని నలుగురు కుమారులు పట్టించు కోకపోవడంతో మనస్థాపానికి గురై ఒంటికి నిప్పంటిచు కొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ సంఘటన చూసిన స్థానికులు వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచారు. సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్న ఎస్పై రామన్‌గౌడ్ అంబులెన్స్‌లో స్థానిక ఆసుపత్రిలో చికిత్స చేసిన ఆమె పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వనపర్తి ఏరి యా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సరోజమ్మ మరణించారు. నలుగురు కుమారులు సరిగ్గా చూసుకోకపోవడం వలనే ఆత్మహత్యకు పాల్పడిందని స్థానికులు అనుకుంటు న్నారు. దీని మీద ఎస్సై రామన్‌గౌడ్ కేసు నమోదు చేశారు.

# ఈవిఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్


వివి ప్యాడ్లను పరిశీలిస్తున్న గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి, మార్చి 24 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా ఎన్నికలకు సంబంధించిన వివి ప్యాట్ల స్కానింగ్, భద్రతను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమీపంలోని ఈవిఎం గోదామును తనిఖీ చేశారు. వివిప్యాడ్‌లు భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు వచ్చిన 903 వివి ప్యాడ్స్‌ను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో చెక్‌చేసి ఈవిఎంగోదాములో భద్రపరిచారు. జిల్లా అదనపు కలెక్టర్ ఉదయం 9 గం.లకే ఈవిఎం గోదాంకు చేరుకుని, రెండు పెద్ద వాహనాల్లో వచ్చిన 903 వివి ప్యాడ్స్‌లను పరిశీలించి ఓపెన్ చేయించారు. ప్రధాన ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ హైదరాబాద్ వారి ఆదేశానుసారం వివిప్యాడ్స్ హైదరాబాద్ ఈసిఎల్ నుండి జిల్లాకు రావడం జరిగిందన్నారు. అన్ని వివి ప్యాట్ల సంఖ్యలు సరిచూసుకోవాలని, గోదాములో భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. సంఖ్యను హాజరైన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో చూయించి భద్రపరచాలన్నారు కార్యక్రమంలో ఆర్డీఓ రాములు, హైదరాబాద్ నుండి ఆరు మంది బృందం శైలేంద్రకుమార్, తమిళ ఆర్షన్, గద్వాల తహసిల్దార్ వెంకటేష్, సూపరింటెండెంట్ మదన్‌మోహన్, సత్యనారాయణరెడ్డి, ధరణి, వైఎస్ఆర్టీపి అతికుల్ రెహమాన్, బిఆర్ఎస్ మహబూబ్, బిజెపి పాల్గొన్నారు.

# నడిగడ్డ ప్రాంతంలో ఎక్కడ ఏ అభివృద్ధి జరగలేదు

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్
- 8వ రోజు నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో పలు సమస్యల వెల్లువ


పాదయాత్రలో మాట్లాడుతున్న రంజిత్‌కుమార్



**గద్వాల ప్రతినిధి, మార్చి 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న నాయకులు 8సంవత్సరాల పాలన కొనసాగినప్పటికి నడిగడ్డ ప్రాంతంలో ఎక్కడ ఏ అభివృద్ధి జరగలేదని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో 8వ రోజు జరిగిన నడిగడ్డ ఆత్మ గౌరవ పాదయాత్ర గద్వాల మండలం నది అగ్రహారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని పాదయాత్రను ప్రారంభించారు. గద్వాల మండలం వెంకంపేట, తుర్కోనిపల్లి, ముల్కలపల్లి, తెలుగోనిపల్లి, లత్తిపురం, బీరెల్లి గ్రామాల మీదుగా నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర కొనసాగింది. నది అగ్రహారం గ్రామంలో గట్టమ్మ అనే వృద్ధురాలికి డబుల్ బెడ్‌రూం ఇల్లు లేక కొన్ని సంవత్సరాల క్రితం నుండి పూరి గుడిసెలో నివసిస్తున్న ఆవృద్ధురాలితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి పేదవాళ్లకు ప్రభుత్వం వెంటనే గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. తుర్కోనిపల్లి గ్రామంలో కల్లు దుకాణం వద్ద ఉన్న వృద్ధులతో కాసేపు మాటామంతి చేశారు. రాబోయే రోజుల్లో బహుజనులు అందరు ఐకమత్యం కావాలని ఇన్నేళ్ల పాలనలో మన ప్రాంతంలో జరిగిన అభివృద్ధి ఏమి లేదని అనేక రకాలుగా అవమానానికి గురయ్యామని అన్నారు. గద్వాల మండలం నది అగ్రహారం గ్రామానికి చెందిన గట్టమ్మ అనే ఓవృద్ధురాలికి ఇప్పటివరకు కొన్ని సంవత్సరాల క్రితం నుండి పూరి గుడిసెలో నివసిస్తుందని, ఇలాంటి పేద వర్గాలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీన్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, నాగేష్, రంగస్వామి, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మల్దకల్ మండల ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, కార్యదర్శి తిమ్మప్ప, గట్టు మండల ఉపాధ్యక్షుడు దయాకర్, ఆలూరు వెంకట్రాములు, కెటిదొడ్డి మండల నాయకులు అంజి, ఏసు, రాము, ఎల్లేష్, ఉపేంద్ర పాల్గొన్నారు.

## కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 24 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ ప్రజారంజక పాలన చూసి ఓర్వలేని విపక్షాలు ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని బీఆర్ఎస్‌పార్టీ జిల్లా పార్టీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిలు అన్నారు. విపక్షాల కుట్రలను ఎప్పటికప్పుడూ ధీటుగా ఎదుర్కొని వాటిని ధీటుగా తిప్పికొట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కంకణబద్ధులై ఉండాలని వారు పిలుపునిచ్చారు. గడిచిన 8ఏళ్ళ కాలంలోతెలంగాణ ప్రగతిపథంలో దూసుకుపోతుందని, సాధించిన అభివృద్ధి, ప్రభుత్వంకు లభిస్తున్న ప్రజల మద్దతును చూసి జీర్ణించుకోలేని విపక్షాలు విషం చిమ్మేకార్యక్రమాలకు తెరలేపారని వారు దుయ్యబట్టారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటుఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ జిల్లా పార్టీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేమర్రి జనార్ధన్‌రెడ్డిలతో పాటుపలు మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు హాజ రయ్యారు. ఫంక్షన్ హాలు ఆవరణలో పార్టీ జెండాను ఎగురవేసి ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పార్టీ ఇంచార్జ్ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లా డుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనిబీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. తెలంగాణలోని ప్రతిఇంటికీ బీఆర్ఎస్ పథకాలు చేరుతున్నాయని, ఇది ప్రజలకు మరింతగా వివరించేందుకు క్షేత్రస్థాయి నుండి పైక్యాడర్ వరకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ప్రతికార్యకర్త పార్టీకి అంకితభావంతో పనిచేసి ప్రత్యేక గుర్తింపు పొందాలని రమణ పిలుపునిచ్చారు. పార్టీకి కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీని భయపెట్టే కుట్రలకు తెరలేపిందని, ప్రజల మద్దతు బలంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీని ఎవ్వరు ఏమీ చేయలేరన్నారు. అనంతరం మర్రి జనార్ధ న్‌రెడ్డి మాట్లాడుతూ నాడు వైద్య శాఖ మంత్రిగా ఉన్న నేత ఇంజనీరింగ్ కళాశాల అమ్ముకున్నారని, ఎమ్మెల్యేగా ఉన్ననేను మెడికల్ కళాశాల తీసుకొచ్చానని తెలిపారు. ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినా, ఇవ్వకున్న మెడికల్ కళా శాల కావాలని సీఎంను అడిగి తీసుకొచ్చానన్నారు. బిజెపి, కాంగ్రెస్, ఇతర పార్టీలు ఎన్ని కుట్రలకు ప్రయత్నించినా ముఖ్యమంత్రికెసిఆర్ నాయకత్వంలోని బీఆర్ ఎస్‌పార్టీ వాటినిసమర్థవంతంగా తిప్పికొడుతుంద న్నారు. మారుమూల గ్రామాలలో మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయంటే అది ప్రభుత్వ కృషివల్లే సాధ్యమైందన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రం నేడు ఆశయసాధన కోసం పరుగులు పెడుతూ అనతి కాలంలోనే ఎంతో ప్రగతి సాధిస్తుందని ఆయన కొనియాడారు. తెలంగాణ సాధించిన అభివృద్ధి స్ఫూర్తితో టిఆర్ ఎస్‌పార్టీ జాతీయ రాజకీయాలలోకి ప్రవేశించిందని, దేశ రాజకీయాలలో బీఆర్ఎస్‌పార్టీ విజయం సాధించడం తథ్యమని పలువురు ధీమా చేశారు. అనంతరం ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందించి సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయుడు మహేష్

**పదర, మార్చి 24 ప్రభాతవార్త:** మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న మహేష్ జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి సివిల్ సర్వీస్ అథ్లెటిక్స్ 400 మీట ర్లు, 800ల మీటర్లు, రన్నింగ్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి ఈనెల 26న పూణెలో జరగ నున్న జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. మహేష్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనందున ఎంఈఓ బాలకిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ మోహన్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## వెంకటాయపల్లిలో పోషణపక్షం వారోత్సవాలు

**దేవరకద్ర, మార్చి 24 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో శుక్రవారం పోషణపక్షం వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ ఐసిడిఎస్ అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గీతాకుమారి మాట్లాడుతూ మార్చి 20 నుండి ఎప్రిల్ 3వరకు ఈ పోషణపక్షం వారోత్స వాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతి రోజు చిరుధాన్యాలు ఆహారంలో భాగంగా తినడం వల్ల అత్యంత భలంగా ఉండటానికి ఆస్కారమేర్పడుతుందన్నారు. గుండెజబ్బులు, మధుమేహం లాంటి వ్యాధులను నియ త్రించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, లక్ష్మీ, సూర్యకళ, విధ్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయస్వామి హుండీ లెక్కింపు

**దేవరకద్ర, మార్చి 24 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.3లక్షల 45 వేల 995 రూపాయల ఆదాయం వచ్చింది. దేవస్థానం హుండీని శుక్రవారం లెక్కించారు. కేవలం నెలరోజులకే దేవస్థానానికి హుండీ పరంగా ఈ ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, దేవస్థానం చైర్మెన్ ఆర్.గోపాలచారి, వ్యవస్థాపక అర్చకులు భీమాచారి, రామాచారి, రాఘవేంద్రాచారి, హనుమేష్‌చారి, పరిమళాచారి, మేనేజర్ ప్రాసాద్‌లతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్‌లో కంటివెలుగు విజయవంతం

**దేవరకద్ర, మార్చి 24 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం బస్వాపూర్‌లో శుక్రవారం నిర్వహించిన రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతమైంది. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ హన్మంతు అధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా సర్పంచ్ హన్మంతు మాట్లాడుతూ గ్రామస్థులంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొన్నారన్నారు. ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమంలో సర్పంచ్ హన్మంతుతో పాటు వైద్యాధికారులు శృతి, రాంబాబు, చంద్రకళ, రవికుమార్, ఏఎన్‌యం భాగ్య, ఆశ వర్కర్లు, వార్డు సభ్యులు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**అమరచింత, మార్చి 24ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని 4వ వార్డులో ప్రజలు తిరిగే రహదారిని కబ్జా చేసి రహదారికి అడ్డంగా మట్టివేసిన అదే కాలనీకి చెందిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు శుక్రవారం అమరచింత మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అబ్రహం, ఎ.భాస్కర్‌లు మాట్లాడుతూ పూర్వీకుల కాలం నుండి రహదారిగా స్థలాన్ని కాలనీకి చెందిన వ్యక్తి రోడ్డుకు అడ్డంగా ఇల్లు నిర్మించుకొని నిత్యం ప్రజలు తిరిగే రహదారిని కబ్జా చేసి మొర్రం మట్టిని వేశాడని, అనేక సార్లు అధికారులకుతెలిపిన సమస్యను పరిష్కరించడం లేదని సమస్య పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామని వారు తెలిపారు. అలాగే రహదారికి అడ్డంగా ఉన్న మట్టిని తొలగించాలని, మున్సిపల్ అధికారులు సీసీ రోడ్డు పనులు చేయకుంటే మున్సిపల్ కార్యాలయంలోనే ఉంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కాలనీవాసులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**వీపనగండ్ల, మార్చి 24 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన ఎత్తం బాలకృష్ణ కొన్ని రోజుల క్రితం అనారోగ్యం బారినపడ్డారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బాలకృష్ణ తండ్రి అయిన నరసింహ కు స్థానిక ఎంపీటీసీ రూ.23,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తండ్రి నరసింహ కు అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఎలాంటి అనారోగ్యమైన సీఎంరిలీఫ్ ఫండ్ ఒకవరంగా ఆర్థికంగా సహాయపడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపల్‌దిన్నె సర్పంచ్ విజయ్ కుమార్, కల్వరాల సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్‌నరేందర్‌రెడ్డి, మార్కెట్ యార్డుమెంబర్ సాయిబాబ, సూర్యనారాయణ, రఘు, కో ఆప్షన్ సభ్యురాలు ఎం.డి.మౌలానా బీ పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి


భగత్ సింగ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఎం పార్టీ నాయకులు

**అమరచింత, మార్చి 24 ప్రభాతవార్త:** అమరచింత మండలం నందిమళ్ల గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ భగత్ సింగ్ 92వ వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పీ.సీ.కురుమూర్తి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ప్రభుత్వంతో స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయస్సులోనే దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని ఉద్యమం నిర్వహించి ఉరి కంభం ఎక్కిన చరిత్ర కామ్రేడ్ భగత్ సింగ్ ఉంది కాబట్టి మోదీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. తరువాత దేశ చరిత్రను వక్రీకరిస్తూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేనటువంటి వాళ్లను పాఠ్యాంశాల్లో చేర్చాలని చూస్తున్నాడుకాబట్టి దేశస్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవు లాంటి నాయకుల చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు డి.పాండు, ఇ.రవి, గోవింద్. జి.కురుమన్న, బాల్‌చందర్, రెడ్డప తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌గా శ్రీనివాసులు


మున్సిపల్ కమిషనర్‌కు పూలబొకే అందిస్తున్నమున్సిపల్ సిబ్బంది

**కొత్తకోట, మార్చి24 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా జి.శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న వెంకటేశ్వర్లు హైదరాబాద్ కు బదిలీ కాగా జి.శ్రీనివాస్ హైదరాబాద్ లోని విద్యాశాఖ లో పని చేస్తూ మున్సినల్ కమీషనర్ గా ప్రమోషన్ పై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన జి.శ్రీనివాస్‌ను బదిలీపై వెళ్లిన వెంకటేశ్వర్లు, మున్సిపల్ మేనేజర్ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ రమేష్ నాయక్ లు పూలబొకే అందజేసి స్వాగతం పలికారు.

## క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి


క్షయ వ్యాధి అవగాహన సదస్సులో పాల్గొన్న గ్రామ ప్రజలు, ఆశ కార్యకర్తలు

**పెబ్బేరు, మార్చి24 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల పరిధిలోని కొత్త సూగూరు గ్రామంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గ్రామ సర్పంచ్ జూదం వెంకటేష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జూదం వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 2025నాటికి రాష్ట్రంలో క్షయ వ్యాధి లేకుండా నిర్మూలించాలని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింది కావున ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి క్షయ వ్యాధి నిర్మూలనలో బాగస్వాములు కావాలపి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎన్ఎమ్ అనురాధ, కార్యదర్శి యాదగిరి, ఆశ వర్కర్లు నాగమణి, అంగన్వాడీ టీచర్లు స్వరూప రాణి, మంజుల, డి.రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి తక్షణ సహాయం చేసిన టీఎమ్ఆర్ యువసేన సభ్యులు

**పెద్దమందడి, మార్చి 24 ప్రభాతవార్త:** పెద్దమందడి మండలంలోని మనిగిళ్ల గ్రామానికి చెందిన వడ్డె కిష్టమ్మ (65) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5వేల ఆర్థిక సహాయన్ని టీఎమ్ఆర్ యువజన సంఘం సభ్యులు అందజేశారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరితా తిరుపతిరెడ్డి, వడ్డె వెంకటేష్, రాజు, ఎస్.రవీందర్, వడ్డె శ్రీనివాసులు, వడ్డె లింగస్వామి, వడ్డెతిరుపతయ్య, రాఘవేంద్ర, వెంకటస్వామిపాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ తిక్కతాత స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి


స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి

**గద్వాల ప్రతినిధి, మార్చి24 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గంలో గట్టు మండల పరిధిలోని గొర్లఖాన్‌దొడ్డి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ తిక్కతాత స్వామి వారిని జాతర సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీశ్రీశ్రీ తిక్కతాత దేవాలయంలో ఎమ్మెల్యే సతీమణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమాని జయరాజ్ ఆధ్వర్యంలో నడిగడ్డ మట్టిలో మాణిక్యాలకు ఎమ్మెల్యే సతీమణి శాలువా కప్పి మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని అదేవిధంగా గ్రామంలో భక్తిభావం కలిగి ఉండాలని గ్రామంలో అభవృద్ధికొరకు ఐక్యతతో కలిసి మెలిసి గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. ఎమ్మెల్యే అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పడతారని సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. నడిగడ్డలో మట్టిలో మాణిక్యాలు ఎంతో మంది వివిధ రంగాలలో నైపుణ్యత పొంది, విద్యార్థులు, కళాకారులు ఎంతోమంది ఈ ప్రాంతంలో వారిని సన్మానించడం చాలా సంతోషమని వీరి నైపుణ్యం ప్రపంచ దేశాలకుచాటిచెప్పే విధంగా ఎదగాలని కోరుకుంటున్నారు. స్వామివారి ఆశీస్సులతో గ్రామం అన్ని విధాలుగా రైతు వ్యవసాయం, పాడిపంటలు, విద్య, వైద్యం అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఇమామ్‌సాబ్, సర్పంచ్ శంకరమ్మ, మండల కో ఆప్షన్ మెంబర్, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహనంది, వెంకటన్నగౌడ్, తిమ్మప్ప, మహ్మద్, ఖాజా, నారాయణ, శేఖర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

- ఐసిడిఎస్ అచ్చంపేట ప్రాజెక్టు సిడిపిఓ దమయంతి


ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

**పదర, మార్చి 24 ప్రభాతవార్త:** కిశోర బాలికలు చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు, సామలు, కొర్రలు తదితర చిరుధాన్యాలు తిన్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఐసిడిఎస్ అచ్చంపేట ప్రాజెక్టు సిడిపిఓ దమయంతి విద్యార్థులకు సూచించారు. పదర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి సిడిపిఓ దమయంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ చిరుధాన్యాలలో ఐరన్, కాల్షియం, విటమిన్లు అధికంగా ఉంటాయని అవి తినడం వల్ల రక్తపోటు, గుండెజబ్బులు, కాలేయ సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయని ఆమె విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆకుకూరలు, కూరాయలు, పాలు, గుడ్లు తీసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని విద్యార్థులు అందరూ తప్పక పాటించాలని సిడిపిఓ దమయంతి విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు రవిందర్, పిఈటి ఆంజనేయులు, ఉపాధ్యాయులు నిరంజన్, సురెందర్, గోపిసింగ్, గోపాల్, నానకమ్మ, సూపర్‌వైజర్లు సువర్ణ, సునిత, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవిమాత పల్లకిసేవ


దేవరకద్రలో వాసవిమాతకు పూజలు చేస్తున్న భక్తులు

**దేవరకద్ర, మార్చి 24 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తులు హరినామశ్మరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వాసవి మాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# పెబ్బేరు సంత వేలంపాట వాయిదా..

## ఆదివారం బంద్‌కు పిలుపునిచ్చిన సంత పరిరక్షణ సమితి


ఆదివారం సంత బందుకు పిలుపునిస్తున్న సంత పరిరక్షణ సమితి నాయకులు

**పెబ్బేరు, మార్చి 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రఖ్యాతగాంచిన పెబ్బేరు సంత స్థలాన్ని ఆక్రమిస్తే సహించేది లేదని, సంత పరిరక్షణ సమితి నాయకులు హెచ్చరించారు. శుక్రవారం పెబ్బేరు పురపాలక కార్యలయంలో సంత వేలం పాటను మున్సిపల్ చైర్మెన్ ఎద్దుల కరుణ శ్రీసాయినాథ్ అధ్యక్షతన నిర్వహించారు. గత ఏడాది కంటే ఈసారి అప్సెట్ ప్రెస్ ఎక్కువడా విధించారని గుత్తేదారులు వాపోయారు. ఇప్పటికే సంత కొనసాగుతున్న క్రమంలో లాభాలు రావడం లేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇదే క్రమంలో సంత స్థలం పై వివాదం ఉండడంతో ఈనెల 26న బంద్ కు పిలుపునిచ్చారు. గతంలో ఉన్న సంతశాల 30 ఎకరాలకు గాను కేవలం 12ఎకరాలే చెప్పడం విడ్డూరమని కార్యాచరణ సమితి నాయకులు ఆరోపించారు. పెబ్బేరు పట్టణానికి ఆదాయ వనరుగా మారిన సంతపై కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ పరిరక్షణ సమితి నాయకులు అచలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రం వచ్చాకే గ్రామాల అభివృద్ధి:పరిగి ఎమ్మెల్యే

**గండీడ్, మార్చి 24 ప్రభాతవార్త:** స్వరాష్ట్రం ఏర్పడి బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే గ్రామాలు అభివృద్ధి చెందాయని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గండీడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జాతీయ పంచాయతీ అవార్డుల సందర్భంగా ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎన్నికైన ఉమ్మడి గండీడ్ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలకు మండల స్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి హాజరై ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులకు మెమెంటో అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాయని, గ్రామ పంచాయతీలకు అత్యధిక నిధులు వెచ్చించి గ్రామాల రూపురేఖలను మార్చడం జరిగిందని, అలాగే తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి కొరకై పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, ఎంపిపి మాధవి,జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ రూపేందర్‌రెడ్డి, ఎంపిఓ శంకర్‌నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 18 గ్రామ పంచాయతీలకు జాతీయ పంచాయతీ పురస్కారాల అవార్డులు

**ఇటిక్యాల, మార్చి 24 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాలలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అన్ని రకాల సేవలు అందించే గ్రామాలను ఎంపిక చేయగా ఇటిక్యాల మండలంలో 9 అంశాలపై గ్రామాలలో నిర్వహించగా మండలంలో 18 గ్రామ పంచాయతీలు జాతీయ పంచాయతీ పురస్కారాల అవార్డులు పొందాయి. దీంతో శుక్రవారం జాతీయ పంచాయతీ పురస్కారాల మహోత్సవ అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపిడిఓ రాఘవ,ఎంపిఓ భాస్కర్‌యాదవ్,సూపరింటెండెంట్ రమాదేవిఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ అవార్డులను అందజేశారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడు తూ గ్రామ పంచాయతీలలో పేదరికం లేని మెరుగైన జీవనోపాధి పంచా యతీ, ఆరోగ్యకరమైన పంచాయతీ, పిల్లల స్నేహపూర్వక పంచాయతీ, పంచాయతీలో సరిపడా తాగునీరు, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ, స్వయం సమృద్ధమైన మౌలిక సదుపాయాల పంచాయతీ, సామాజిక భద్రత కలిగిన పంచాయతీ, మంచి పాలన పంచాయతీ, మహిళ స్నేహపూర్వక పంచాయతీ ఇలా తొమ్మిది అంశాలపై పంచాయతీలలో చేపట్టిన సర్వే ఆధారంగా సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ అవార్డులను అందజేశారు. మండల పరిధిలో 29 పంచాయతీలకు గాను తొమ్మిది అంశాలపై అవార్డులు సాధించిన గ్రామాలైన బీచుపల్లి, బుడా రెడ్డిపల్లి,మునగాల,ధర్మవరం,గోపాల్‌దిన్నె, ఇటిక్యాల, జింకలపల్లి, కోదండపురం,కొండేరు,నక్కలపల్లి,పుటాన్‌దొడ్డి,ఆర్.గార్లపాడు, శనగపల్లి, షాబాద్, షేక్‌పల్లి, తిమ్మాపూర్, వావిలాల, వేముల గ్రామాలకు అవార్డులను అందించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రాఘవ,ఎంపిఓ భాస్కర్ యాదవ్, సూపరింటెండెంట్‌రమాదేవి,సర్పంచ్‌లు జయలక్ష్మి, మార్తమ్మ, సరోజమ్మ, మధు నాయుడు, ఈదన్న, వీరన్న, సుంకన్న కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి పట్ల జాగ్రత్తలు పాటిస్తే నయం చేయవచ్చు

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 24 ప్రభాతవార్త:** క్షయవ్యాధి పట్ల జాగ్రత్తలు పాటిస్తే పూర్తిగా నయం చేసుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ తెలిపారు. శుక్రవారం ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుండి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్షయవ్యాధి పట్ల ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యాధి లక్షణాలు,దాని తీవ్రత తగ్గించేందుకు మందులు ఎలా ఉపయోగించుకోవాలో తెలియజేసే శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న నిర్వహిస్తారు. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. ఈ ర్యాలీలో జిల్లా వైద్యాధికారి రామ్‌మనోహర్‌రావు,డా. శైలజ,అశోక్,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**కొత్తకోట,మార్చి 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనిమెట్ట, కొత్తకోట, భూత్కూర్ గ్రామాల్లో మృతి చెందిన మృతుల కుటుంబాలకు జడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ లు పరామర్శించారు. కనిమెట్ట గ్రామంలోని చంద్రమ్మ. కట్టెల రాములమ్మ. పట్నం శివాజీ అనారోగ్యాలతో మృతి చెందారు. ఆ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పు న మాజీ వైస్ ఎంపీపీ ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే భూత్కూర్ గ్రామానికి చెందిన రమేష్ ఆత్మహత్య చేసుకోవడంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు ఆ కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కానాయిపల్లి గ్రామంలోని వడ్ల బాస్కర్ తండ్రి వడ్ల వెంకటస్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి జడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ రావుల తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుల ప్రధానోత్సవం

**పానగల్,మార్చి 24 ప్రభాతవార్త:** మండల స్థాయి దీన్ దయాల్ ఉపాధ్యాయ నిరంతర అభివృద్ధి పంచాయితీ పురస్కార్ 2021-22 అవార్డులకు ఎంపికైన పలువురు సర్పంచులు పంచాయితీ కార్యదర్శులకు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, జడ్పీటీసీ మూడావత్ లక్ష్మీలు అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచులకు పంచాయితీ కార్యదర్శులకు మెమొంటోలు అందజేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం ఇదే స్ఫూర్తితో కార్యదర్శులు, సర్పంచులు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అదే విధంగా ఎంపీపీ జడ్పీటీసీ లతో పాటు ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, ఎంపీఓ రఘురాంలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూంకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలి

**● రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి**

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 24 ప్రభాతవార్త :** అర్హులైన లబ్దిదారులను గుర్తించి డబుల్‌బెడ్ రూం ఇళ్ల కేటాయింపు ఏప్రిల్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అయన కంటివెలుగు, ఆరోగ్య మహిళ జిఓ 58,59,76,118 ప్రకారం ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ, ఇళ్లపట్టాలకై సేకరించి ఉన్న ఖాళీ స్థలాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పోడు పట్టాలు, ఎండాకాలం వడగాల్పులు, అగ్ని ప్రమాదాల నివారణ సన్నద్ధత, ఐడిఓసి, పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షల నిర్వహణ, తెలంగాణకు హరితహారంపై కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులైన పేదలకు గుర్తించిన ఇళ్ల కేటాయింపు చేసి ఆన్‌లైన్‌లో వివరాలు అప్‌లోడ్ చేయాలని ఏప్రిల్ మొదటి వారంలోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కంటి వెలుగులో ప్రిస్క్రిప్షన్ అద్దాల పంపిణీ ఎప్పటికప్పుడు జరగాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష మాట్లాడుతూ కంటి వెలుగు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుందన్నారు.వడగాల్పులు,అగ్ని ప్రమాదాల నివారణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు విజయవంతంగా కొనసాగుతున్నాయని వచ్చేనెల 3 నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. హరితహారంలో నాటిన ప్రతి మొక్కను బతికించుకునే విధంగా వాచ్ అండ్ వార్డుల ద్వారా నీరుపోయించడంజరుగుతుందన్నారు.వచ్చే హరితహారానికి నర్సరీల్లో అవసరమైన మొక్కలు సిద్ధం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అటవీశాతం చాలా తక్కువగా ఉండడంతో 80 ఎకరాల స్థలం గుర్తించడం జరిగిందని ఇక్కడ అటవీశాతం పెంచేందుకు నర్సాపూర్ అర్బన్ యూకోపార్కుతరహాలో పెంచేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం తగదు

- ◆ మోదీ వచ్చాక కార్పొరేటీకరణ వేగవంతం
- ◆ సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్
- ◆ జన చైతన్య యాత్రకు సంపూర్ణ మద్దతు:

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్**



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్

**వనపర్తి టౌన్,మార్చి 24 ప్రభాతవార్త:** ప్రజాస్వామిక బారతదేశంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ రంగ సంస్థలు, ఆస్థులు కాపాడాల్సి న బాధ్యత ఆయా ప్రభుత్వాలపై ఉంటుందని, అలా కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వాలే నిర్వీర్యం చేయడం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్ర ముందు సన్నాహక సమావేశంలో జిల్లా సీఐటీయు కార్యాలయంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న జన చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 28వ తేదీన వనపర్తి జిల్లాకు చేరుకోనుందని, జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో ఏర్పాటు చేసే బహిరంగ సభను విజయవంతం చేయాలని, బీజేపీ మినాహా ఇతర రాజకీయ పక్షాలతో మద్దతు కోరుతూ ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1990లో అప్పటి ప్రధానమంత్రి పీ.వీ.నరసింహారావు తెచ్చిన ఆర్థిక, సరళీకరణ విధానాన్ని దేశాన్ని ఆగాదాల్లోకి నెట్టేస్తాయని ఆనాడే వామపక్షాలు అనేక పోరాటాలు చేశాయని అన్నారు. అప్పటి పాలకులు ప్రతిపక్షలు పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఆనాటి ఆర్థిక సరళీకరణ విధానాలను నేడు అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం వేగవంతం చేసిందని అన్నారు. కార్పొరేటీకరణ పేరుతో ధనవంతులకే దేశ సంపదను కొల్లగొట్టి అప్పరంగా వారికి కట్టబెడుతోందని మోదీ ప్రభుత్వాన్ని విమర్శించారు. అంబానీ, ఆధానీ లకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగిస్తూ ప్రైవేటు పరం చేస్తుందని అన్నారు. డొల్ల , హవాలా కంపెనీల ఏర్పాటుతో దేశ సంపదనంతా కొల్లగొడుతున్నారని అమెరికాలోని హిండెన్ బర్గ్ సంస్థ వెల్లడించిన నివేదిక స్పష్టం చేసిందని తెలిపారు. నివేదిక రాగానే గౌతమ్ అధానికి చెందిన రూ.12లక్షల కోట్లు ఆవిరయ్యాయని, డొల్ల కంపెనీలన్నీ ఎగిరిపోయాయని తెలిపారు. డొల్ల కంపెనీల వ్యవహారం పై పార్లమెంట్ లో జేపీసీ కమిటీ ని వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. 2002లో గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్న మోదీ అరాచకాలు కొన్ని కావని, రెండు వేలమందిని చంపించారని అన్నారు. అదే రాష్ట్రంలో మరో ఎంపీ 40 మందిని సజీవ దహనం చేశారని అన్నారు. ఇలాంటి మోదీ అరాచకాలపై డాక్యుమెంటరీ తీసి యూనివర్సిటీలో ప్రదర్శించారని తెలిపారు.2వ సారి అధికారంలోకి వచ్చాక మతాన్ని, మతతత్వాన్ని ఉపయోగించిప్రజల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. ఆనవాయితీగా వచ్చిన 20దేశాల అధ్యక్షుడి పదవికి పీఎం మోదీ బాధ్యత వహించడమే గొప్ప అన్నట్లుగా మోదీ అనుచరుగుణం వ్యవహరిస్తోందని అన్నారు. ఛత్రపతి శివాజీ పట్టాభిషేకంలో కాశ్మీర్ పండితులు కావాలంటూ తీసుకొస్తే కాశ్మీర్ పండితుడు కాలితో బొట్టుపెట్టి అవమానించారని అన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్దంగా బీజేపీ ప్రభుత్వం పాలిస్తోందని అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న జన చైతన్య యాత్రకు బీఆర్ఎస్ పార్టీ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ తెలిపారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం చేపడు తున్న అరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతు న్నాయని అన్నారు. హిందుత్వం పేరుతో దేశం లోని లౌకికతత్వాన్ని మంటగలిపేలా బీజేపీ ప్రభు త్వం విశ్వప్రయత్నాలు చేస్తుందని అన్నారు. అంబానీ, అదానీలకు దేశ సంపదను కట్టబెడు తోందని అన్నారు. విద్యారంగంలోకి కేంద్ర ప్రభుత్వం చొరబడడంతో పాటు పిల్లలకు విష బీజాలు నాటుతోందని గుర్తు చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బాబా, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాష, బీఆర్ఎస్ నాయకులు గులాం ఖాదర్ లు మాట్లాడుతూ దేశంలో వేగంగా చోటుచేసుకుంటున్న మత సంఘర్షణలను అదుపు చేయాలంటే బీజేపీని గద్దె దించాల్సి న అవసరం ఉందని అన్నారు. దేశంలోని లౌకిక శక్తులన్నీ ఏకమై బీజేపీని, మతోన్మాద విధానాలను వ్యతిరేకించాల్సి న అవసరం ఉందని అన్నారు.ఆర్థిక సరళీకరణ విధానాలను ఆసరాగా చేసుకోని దేశ సంపదను కొల్లకొడుతున్నకొందరు వ్యక్తుల చేతుల్లోకి చేరుస్తుందని అందులో ప్రధానమంత్రి పాత్ర ఉందని అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో చేపడుతున్న యాత్రలో దేశ ప్రజలను చైత న్యం చేయడం శుభపరిణామం అని అన్నారు. సీపీఎం యాత్రకు వామ పక్షాల పార్టీలు ఎప్పుడు తోడుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శిరి పరమేశ్వర చారి, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ దేవేందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులున్నా, గ్రామ పంచాయతీ అభివృద్ధిలో రాజీపడలేదు

- ● ముందరి తండా సర్పంచ్ జయంతి శంకర్ నాయక్
- ● జడ్పీ చైర్మన్, కలెక్టర్, ఎంపీపీ, జడ్పీటీసీల చేతుల మీదుగా మూడు అవార్డులు ప్రదానం

**పెద్దమందడి,మార్చి 24 ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీలకు నిధుల కొరత ఉన్నప్పటికీ అభివృద్ధి విషయంలో రాజీపడలేదని ముందరి తాండా సర్పంచ్ జయంతి శంకర్ నాయక్ తెలిపారు. శుక్రవారం నిరంతర అభివృద్ధి పంచాయితీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎంపీపీ మేఘారెడ్డి, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి, ఎంఎండీఓ అఫ్జలుద్దీన్ చేతుల మీదుగా 3అవార్డులను ఆమె అందుకున్నారు.



జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్వచ్ఛత అవార్డు అందుకుంటున్న సర్పంచ్ జయంతి



జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న జయంతి

స్వచ్ఛత,పరిశుభ్రతలో మండల స్థాయిలో మొదటి బహుమతి అందుకోగా, పంచాయితీ నిధుల వినియోగం పరిపాలనలో మండల స్థాయిలో రెండవ బహుమతి అందుకున్నారు. పుష్కలంగా మంచినీటిని అందించడంలో 3వ స్థానంలో బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఉన్నత చదువులు చదివి నూతనంగా గ్రామపంచాయితీలుగా ఏర్పడిన తాండాలను అభివృద్ధి చేసుకునేందుకే ప్రజాస్వామ్యంలోకి రావడం జరిగిందని ఆమె తెలిపారు. అవార్డులు తీసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, మరింత రెట్టింపు ఉత్సాహంతో గ్రామ పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తామని జయంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మహేష్, ఎంపీటీసీ ఇందిరమ్మ, అధికారులు ఉన్నారు.

## ఆరోగ్య పంచాయతీగా జగత్పల్లి ఎంపిక

**జడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్, ఎంపీపీ, జడ్పీటీసీ ల చేతుల మీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్, ఎంపీటీసీ..**

**పెద్దమందడి,మార్చి 24 ప్రభాతవార్త:** ఆరోగ్య గ్రామ పంచాయితీగా జగత్పల్లి గ్రామం ఎంపికైంది. ఈ మేరకు శుక్రవారం నిరంతరం అభివృద్ధి పంచాయితీ అవార్డుల ప్రదానోత్సవం పెద్దమందడి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజరైన జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎంపీపీ మేఘారెడ్డి, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి చేతుల మీదుగా సర్పంచ్ అనంత మద్దిలేటి, ఎంపీటీసీ కురుమయ్య, పంచాయితీ కార్యదర్శి వెంకటేష్ లు మండల స్థాయిలో ద్వితీయ స్థాయి అవార్డు అందుకున్నారు. గ్రామ పంచాయితీలో ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు రెగ్యులర్‌గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లడం పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడంపై ఈ అవార్డుకు ఎంపికయ్యారు. అలాగే పావర్టీపంచాయితీలో భాగంగారెగ్యులర్ పెన్షన్‌లు తీసుకోవడం, ఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో రెగ్యులర్‌గా కూలీలు హాజరు కావడం, ఫుడ్ సెక్యూరిటీ కార్డులు,ప్రదానమంత్రి కిసాన్‌యోజన వంటి పథకాలను సద్వినియోగంచేసుకోవడంపైమండలస్థాయిలో మరోఅవార్డును అందుకున్నారు.



జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్, ఎంపీపీల చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ అనంత మద్దిలేటి, ఎంపీటీసీ కురుమయ్య

## గణిత భాష సామర్థ్యాలను పరిశీలించిన రాష్ట్ర బృందం

**వీపనగండ్ల,మార్చి 24 ప్రభాతవార్త:** మండలంలోని ప్రాథమిక పాఠశాల కల్వరాల, వీపనగండ్ల, ఎంఆర్సీ పాఠశాలలను రాష్ట్ర బృందం సందర్శించడం జరిగింది. అనంతరవ ఎఫ్ఎల్ఎన్ లో భాగంగా రాష్ట్ర బృందం పరిశీలించారు. రాష్ట్ర బృందం అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ కు సంబంధించిన రిక్డులు, రిజిస్టర్ లను పరిశీలించడం జరిగింది, అదే విధంగా ట్రాకర్ యాప్‌లో ఫిబ్రవరి నెల వరకు నమోదు చేయాలని సూచించారు. బోధన ప్రణాళికలు విధిగా అమలు చేయాలని అన్నారు. బోధనాభ్యాస సామానరగిని బోధన అంశానికి తగిన విధంగా వాడాలని, వెనకబడిన (సి) గ్రేడ్ విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేకంగా బోధించాలని సూచించారు. గ్రంథాలయ పీరియడ్ ను విద్యార్థుల అభ్యాసన స్థాయిని అనుసరించి పుస్తకాలు ఇచ్చి చదివించాలని అన్నారు. జడ్పీహెచ్ఎస్ కల్వరాల, జడ్పీహెచ్ఎస్ బాలుర వీపనగండ్ల, జడ్పీహెచ్ఎస్ బాలికల వీపనగండ్ల, కేజీబీవీ వీపనగండ్ల పాఠశాల్లో 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యలను పరిశీలించారు. 10 తరగతికి ప్రత్యేక కార్యచరణ లో భాగంగా విద్యార్థుల ప్రమాణాలు చేయాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించి విద్యలో వెనకబడిన సీగ్రేడు విద్యార్థులను తీర్ణత సాధించడానికి విద్య ప్రమాణాల ఆధారంగా ఎలాంటి ప్రశ్నలను సాధన చేయించాలో ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారులకు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ లో విషయ నిపుణులైన ఉపాధ్యాయులకు సమీక్ష నిర్వహించి పర్యవేక్షణలో గమనించిన అంశాలను సమగ్రంగా చర్చించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృంద పరిశీలన అధికారి జగదీశ్ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసులు, మంజులాదేవి, కృష్ణయ్య, సీఆర్పీ వెంకటేష్ పాల్గొన్నారు.



విద్యార్థుల విద్య సామార్థ్యాలను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలన బృందం

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి**

**అమరచింత,మార్చి 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని, భవిష్యత్తులో ప్రతి పక్షాలకు పుట్టగతులు ఉండవని అసత్య ప్రచారాలు చేస్తున్నవారికి బీఆర్ఎస్ కార్యకర్తలు గుణపాఠం చెప్పాలనిఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి బీఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కార్యకర్తల సమన్వయం కోసమేరాష్ట్ర ముఖ్యమంత్రి ఆత్మీయసమ్మేళనననిర్వహిస్తున్నారని అందరు కలిసికట్టుగా అభివృద్ధికి సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవరి మల్లప్ప, రైతు సమన్వయ సమితి నాయకులు చిట్టెం సుచరిత,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## నేషనల్ పంచాయతీ అవార్డు అందుకున్న సర్పంచ్‌లు

**మద్దూరు,మార్చి 24 ప్రభాతవార్త:** నేషనల్ పంచాయతీ అవార్డ్సు 2023 సంవత్సరానికి ఎంపికైన గ్రామ పంచాయతీలకు ప్రశంసా పత్రాలు, మెమెంటోల ప్రధానోత్సవ కార్యక్రమం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ పంచాయతీ విభాగాలకు సంబంధించిన తొమ్మిది థీమ్‌లకు సంబంధించిన విజేతలు మొదటి, రెండవ, మూడవ బహుమతులను అందజేయడం మండలానికి మొత్తం 27 అవార్డులు రావడం జరిగింది. ఇందులో నందిపాడు గ్రామ పంచాయతీకి అత్యధికంగా 7 థీమ్స్ వీరారంకు 4 థీమ్స్, ఖాజీపర్‌కు 3 థీమ్స్, కొత్తపల్లికి 2 థీమ్స్, దంగాన్‌పూర్,దుప్పటిగట్టు,కొమ్మూరు,లక్కాయిపల్లి, ఎక్కమెడ్, మద్దూరు,రెనివట్ల, చెన్నారెడ్డిపల్లి, కొత్తపల్లి తండా, దామ్లతండా, పెద్దాపూర్ గ్రామ పంచాయతీలకు ఒక్కొక్క థీమ్ చొప్పునఅవార్డులు రావడం జరిగింది. ఈ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు విజయలక్ష్మి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు వీరారెడ్డి, వివిధ పంచాయతీలకు సంబంధించి బహు మతులు పొందినటువంటిసర్పంచ్‌లు,ఎంపిటిసిలు, మండల అధికారులు, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎంపిఓ ఉదయ్‌శంకర్, పర్యవేక్షకులు కృష్ణారావు, పంచాయతీ కార్యద ర్శులు, మల్టీపర్పస్ వర్కర్లు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు జాతీయ పంచాయతీ అవార్డు పురస్కారాలు

**అయిజ,మార్చి 24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణలో శుక్రవారం ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు ఎంపిపి నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీ అవార్డు పురస్కారాలను అందజేశారు. ముందుగా అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌లు,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను శాలువా,పూలమాలతో సత్కరించి అవార్డు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో సర్పంచ్‌లు, పంచాయతీ అభివృద్ధిలో సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర వహించారని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పారదర్శకంగా నిర్వహించారని దీంతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు అభివృద్ధి దిశగా అడుగులు పడ్డాయని ఎంపిపి అన్నారు.కార్యక్రమంలో ఎంపిడిఓసాయిప్రకాష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకపురం రాముడుఆయాగ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సకల వసతులు కల్పించాలి

**ఇటిక్యాల,మార్చి 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా సమీపంలో గల అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు విద్య,వైద్యం, నాణ్యమైన భోజనం అన్ని రకాల సకల వసతులు కల్పించి విద్యార్థులను ఉన్నత చదువులో రాణించేలా ఉపాధ్యాయులు పని చేయాలని ఎంవిఎఫ్ జాతీయ కన్వీనర్ వెంకటరెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధి ఎర్రవల్లి చౌరస్తాలో గల అర్బన్ రెసిడెన్షియల పాఠశాలను ఆయన సందర్శించి ఉపాధ్యాయులతో విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల విద్య, ఆట, పాటలు, అభిరుచులు, అలవాట్లు, సాంస్కృతిక అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అంతేకాక పాఠశాలను ఏ విధంగా నిర్వహిస్తున్నారని పాఠశాలలో ఎన్ని తరగతులు కొనసాగుతున్నాయని ఇక్కడ విద్య పూర్తయ్యాక పై చదువుల కొరకు ఎక్కడికి పంపుతు న్నారని ప్రత్యేక అధికారి శేషన్నను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంవిఎఫ్ జాతీయ కన్వీనర్ వెంకటరెడ్డికి పాఠశాల ప్రత్యేక అధికారి శేషన్న, ఉపాధ్యాయులు కలిసి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థుల పూర్తి స్థాయి విద్యకోసం అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులను నియమించాలని 10వ తరగతి దాకా పాఠశాల స్థాయిని పెంచాలని అలాగే, ఆరోగ్య సంరక్షణ కోసం వైద్యం సిబ్బందిని నియమించేలా చూడాలని కోరగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామన్నారు. అదేవిధంగా పిల్లలు అన్నింటిలో చాలా హుషారుగా ఉన్నారని సంతృప్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శేషన్నతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాన్‌టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీ అవార్డు పురస్కారాలను ప్రదానం చేసిన ఎంపిపి

**కెటిదొడ్డి,మార్చి 24 ప్రభాతవార్త:** శుక్రవారం గట్టుమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ అవార్డు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ఎంపిపి జె.విజయ్‌కుమార్ జాతీయ పంచాయతీ అవార్డు పురస్కారానికి ఎంపికైన గ్రామ పంచాయతీ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, ఎంపిటిసిలను ప్రశంసా పత్రం, శాలువాతో సన్మానించడం జరిగింది. గట్టు మండలంలోని 27 గ్రామ పంచాయతీలకు గాను 22 గ్రామ పంచాయతీలు ఈ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది.ఎంపిపి మాట్లాడుతూ గట్టు మండలంలో 27 గ్రామ పంచాయతీలకు 22 గ్రామ పంచాయతీలు ఈ పురస్కారానికి ఎంపిక అవడం సంతోషకరం అన్నారు. ఈ పురస్కారానికి ఎంపికైన ఆయ గ్రామ పంచాయతీ సర్పంచ్‌లను, ఎంపిటిసిలను పంచాయతీ కార్యదర్శులు అభినందించారు. ఈ పురస్కారాలు ప్రధానోత్సవంలో తెలంగాణ ప్రభుత్వం కీలకమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారానే గ్రామాలు ఈ పురస్కారానికి ఎంపికైనవని అన్నారు. ఇకముందు కూడా అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు అధికారులుస్నేహపూర్వక పోటీతో వారిగ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతూ మరిన్ని పురస్కారాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి మేకల సుమతి, ఎంపిడిఓ చెన్నయ్య, ఎంపిఓ మహేష్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ కృష్ణయ్య,మండల పశువైద్యాధికారి శ్రీకాంత్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**కెటిదొడ్డి రైతు వేదికలో:** శుక్రవారం కెటిదొడ్డి రైతు వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ పంచాయతీ అవార్డు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంపిపి మనోహరమ్మ జాతీయ పంచాయతీ అవార్డు పురస్కారానికి ఎంపికైన గ్రామ పంచాయతీ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, ఎంపిటిసిలను ప్రశంసా పత్రం, శాలువాతో సన్మానించారు. గట్టు మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు గాను 17 గ్రామ పంచాయతీలు ఈ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది. ఎంపిపి మాట్లాడుతూ కెటిదొడ్డి మండలంలో 23 గ్రామ పంచాయతీలకు 17 గ్రామ పంచాయతీలు ఈ పురస్కారానికి ఎంపిక అవడం సంతోషకరం అన్నారు. ఈ పురస్కారానికి ఎంపికైన ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్‌లను, ఎంపిటిసిలను పంచాయతీ కార్యదర్శులు అభినందించారు. ఈ పురస్కారాల ప్రధానోత్సవంలో తెలంగాణ ప్రభుత్వం కీలకమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారానే గ్రామాలు ఈ పురస్కారానికి ఎంపికైనవని అన్నారు. ఇకముందు కూడా అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్నేహపూర్వక పోటీతో వారి గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతూ మరిన్ని పురస్కారాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు, జడ్పీటిసి రాజశేఖర్,ఎంపిడిఓ మహ్మద్ అజార్ మొహిద్దిన్, ఎంపిఓ అబ్దుల్ సయ్యద్ ఖాన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఐసిడిఎస్ అధికారి అన్నపూర్ణ, అగ్రికల్చర్ ఎఓ మహాలక్ష్మి, అన్నిగ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.